ప్రజాశక్తి

శుక్రవారం 31 జనవరి 2025 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

నేడు ప్రచార జాతా రోడ్‌షో

జయప్రదం చేయాలని సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా శుక్రవారంనాడు ఒంగోలు నగరానికి విచ్చేయుచున్న ప్రచారజాతా రోడ్ షో కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.బాబు కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ జాతా ఉదయం 9.45 గంటలకు ఎ1 ఫంక్షన్ హాల్ దగ్గర నుంచి ప్రారంభం కానుందన్నారు. గుంటూరు రోడ్డు, అద్దంకి బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు రోడ్ షో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ వద్ద 3.45 గంటలకు మంగమ్మ కాలేజీ దగ్గర నుంచి బైపాస్ రోడ్, మంగమూరు రోడ్డు వరకు చేరుకుంటుందన్నారు. అనంతరం ఆర్‌కె ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద సభ నిర్వహిస్తామన్నారు. రాజధాని అమరావతి జాతా సాయంత్రం 4.45 గంటలకు ఏ1 ఫంక్షన్ హాల్ దగ్గర నుంచి గుంటూరు రోడ్డు, అద్దంకి బస్టాండ్ మీదుగా సాగర హోటల్ వరకు చేరుతుందన్నారు. అనంతరం సాగర్ సెంటర్‌లో సభ ఉంటుందన్నారు. సిపిఎం జిల్లా, నగర కమిటీల ఆధ్వర్యంలో జరిగే ఈ రోడ్ షో కార్యక్రమాలు, సభలలో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



మహాత్ముని బాటలో నడవాలి

మంత్రి స్వామి

ఒంగోలులో మళ్లీ రాజకీయ ఉత్కంఠ

- కార్పొరేషన్‌లో పట్టు సాధించే దిశగా ఎమ్మెల్యే దామచర్ల వ్యూహం
- టిడిపిలో చేరగా మిగిలిన కార్పొరేటర్లను జనసేనలో చేర్చే పనిలో బాలినేని
- భవిష్యత్ రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలపైనే అందరిలోనూ చర్చ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మళ్లీ ఒంగోలులో రాజకీయం వేడెక్కనుంది. ఒకప్పటి రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న ఇద్దరు నేతలూ ఇప్పుడు కూటమిలోనే ఉన్నారు. మారిన రాజకీయ నాటకీయ పరిణామాలు ఇందుకు అద్దం పడుతున్నాయి. కొన్ని ఊహించని పరిస్థితులు విచిత్రమైన రాజకీయ చిత్రపటాన్ని ఆవిష్కరించాయి. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ మంత్రి ఆయన రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి ఇద్దరూ ఇప్పుడు ఒంగోలులో రాజకీయ ఆధిపత్యం కోసం పావులు కదపాల్సిన పరిస్థితి వచ్చింది.

బాలినేని వైసిపిలో ఉంటే ఇక్కడ మిగతా నియోజక వర్గాల్లో మాదిరిగానే పరిస్థితి ఉండేది. అయితే మాజీ మంత్రి బాలినేని ఎన్నికల అనంతరం వైసిపిని వీడి జనసేనలో చేరారు. అప్పటి నుంచీ ఒంగోలులో పరిస్థితులు, వ్యూహాలు కూడా మారిపోయాయి. ఓడిపోయాక కూటమిలో చేరడంతో ఆయన్ను ప్రత్యర్థిగా చూడాలా? లేక కూటమి ధర్మంతో మిత్రుడిగా చూడాలా? అనేదీ ఇప్పటికీ గందరగోళంగానే మారింది. ఎందుకంటే ఇద్దరి మధ్య ఎన్నికల వరకూ యుద్ధమే నడిచింది. తర్వాత కొంత కాలం వాడివేడిగానే పరిణామాలు చోటుచేసుకున్నాయి. మొన్నటివరకూ ఉన్న పరిస్థితిలో ఇప్పుడు కొంత మార్పు కనిపించింది. ఇద్దరి మధ్య మాటల యుద్ధం తగ్గింది. ఇంకా చెప్పాలంటే అంతర్గతంగా ఎలా ఉన్నా పైకి మాత్రం ఇద్దరి మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు ఆగిపోయాయనే చెప్పొచ్చు. మాజీ మంత్రి బాలినేని మాత్రం జనసేనలో చేరినప్పటికీ హైదరాబాదుకే పరిమితమయ్యారు. ఇక తాజాగా పరిణామాలు చూస్తుంటే ఇద్దరి మధ్య మళ్లీ కూటమిలోనే ఆధిపత్యం నడిచేలా కనిపిస్తోంది. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే దామచర్ల గెలిచాక అన్ని వ్యవహారాల్లో క్రియాశీలకంగానే అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో వైసిపి ఓడిపోయాక ఆ పార్టీ కార్పొరేటర్లు ఇక్కడ తెలుగుదేశంలో చేరేందుకు క్యూ కట్టారు. మేయర్‌తో సహా ఇప్పటికే 20 మంది వైసిపి కార్పోరేటర్లు పాలకపక్షంలో చేరారు. ఇందులో బాలినేనికి అత్యంత సన్నిహితులు కూడా ఉన్నారు. కార్పొరేషన్‌లో పూర్తిగా పట్టు సాధించి తమ నిర్ణయాలకు ఇబ్బంది లేకుండా ఉండాలంటే ఇంకా నలుగురు కార్పోరేటర్లు ఎమ్మెల్యే జనార్ధన్‌కు అవసరం ఉంది. ఇందు కోసం ఆయన వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులతో వారిని ప్రసన్నం చేసేందుకు సన్నాహాల్లో ఉన్నారు. ఆయనకు ▶ 3లో

బుల్లిపెట్టెలో బూచోళ్లు..!

- కరవరపెడుతున్న సైబర్ నేరాలు
- ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లను హ్యాక్ చేసి మోసాలు
- బంధువుల పేర్లతో చాటింగ్ చేసి డబ్బులు గుంజుతున్న వైనం
- ఇప్పటికే చాలా మంది బాధితులు..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రస్తుతం ఎవరికైనా ఫోన్ చేయగానే 'జాగ్రత్తగా ఉండండి. మీ ఫోన్‌కు గుర్తుతెలియని నెంబర్ల నుంచి ఫోన్లు చేసి ఈకేవైసీ లేదా సిమ్ యాక్టివేషన్ లేదా మీ బంధువులకు పేరుతో ఎవరైనా సమాచారం గానీ ఓటిపి అడిగితే చెప్పకండి..' అంటూ నిత్యం ఎవరికి ఫోను చేసినా ఇవే మాటలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో ఈ హెచ్చరికల తాలూకు నేరాలేమైనా తగ్గాయా..? అంటే ఏమీ లేదు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త దారుల్లో మోసాలకు పాల్పడుతున్నారు.

- ఇటీవల జరిగిన ఓ ఘటనను పరిశీలిస్తే.. విద్యుత్ శాఖకు చెందిన ఓ ఉద్యోగి కుమారుడు ఆస్ట్రేలియాలోఉద్యోగం చేస్తున్నారు. ఆయన తండ్రికి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ కుమారుడు డ్రగ్ కేసులో అరెస్టయ్యాడని, వెంటనే రూ.మూడు లక్షలు పంపాలని తీవ్రంగా ఒత్తిడి చేశారు. ఆలస్యం చేస్తే కేసు బుక్ అవుతుందని పదేపదే హెచ్చరించారు. రెండో వాళ్లకు ఫోను కూడా చేయనివ్వకుండా ఆయన్ను ఆలాగే ఉంచారు. చేసేదేమీ లేక ఆ ఉద్యోగి వెంటనే తన వద్ద ఉన్న లక్షన్నర రూపాయలు ఆన్‌లైన్‌లో పంపాడు. తీరా ఏం జరిగిందని కాసేపాగి చూసుకుంటే మోసపోయానని గుర్తించాడు. హ్యాకర్ల మోసంగా గుర్తించి లబోదిబోమన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

- ఓ ప్రవేటు సంస్థలో పనిచేసే ఓ ఉద్యోగికి తమ జనరల్ మేనేజర్ వాట్సాప్ నుంచి సమాచారం వచ్చింది. ఆసుపత్రిలో ఉన్నానని, అర్జంటుగా రూ.15 వేలు వేయాలని కోరగానే వెంటనే గూగుల్‌పే నుంచి వేశారు. తర్వాత సదరు ఉద్యోగి జనరల్ మేనేజర్‌కు ఫోన్ చేయగా తాను అడగలేదని, అది హ్యాకర్ల పనిగా చెప్పడంతో రూ.15 వేలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి నేరాలు నిత్యం జరుగుతున్నాయి. బాధితులు ఏం చేయాలో ▶ 2లో

అపరిచిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..

ఐటి కోర్ సిఐ సూర్యనారాయణ

బంధువులు, స్నేహితుల పేరు చెప్పి గానీ, వారి పేరుతో గానీ అపరిచితులు చేసే కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు.. డిజిటల్ అరెస్టు అనేది ఎక్కడా ఉండదు. బంధువులను, స్నేహితులను అరెస్టు చేశామని లేదా చేస్తామని, డబ్బులు పంపాలని ఎవరైనా బెదిరిస్తే కంగారుపడొద్దు.. వెంటనే 1930కు కాల్ చేసి.. పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పవద్దు.. అకౌంట్ నెంబర్, ఆధార్ నెంబర్, ఓటీపీలు.. ఫోన్ ద్వారా అడిగితే వారిని సైబర్ నేరస్తులుగా అనుమానించాలి. పోలీసులు కూడా ఎవరినీ ఫోన్‌లో వ్యక్తిగత వివరాలు అడగరు. అనుమానిత కాల్స్ వస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

సూపర్ సిక్స్ పేరుతో ప్రజల్ని మోసగించిన సిఎం

- ప్రజల్లో తిరిగే వారు పార్టీ మారరు..
- బాలినేని ఏ అవసరం కోసం పార్టీ మారారో తెలియదు..
- వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల ప్రచారంలో 'సూపర్ 6' అంటూ ప్రజలకు హామీ ఇచ్చి.. అధికారం చేపట్టిన తరువాత వాటిని అమలు చేయకుండా మరో సారి ప్రజలను సిఎం చంద్రబాబునాయుడు మోసం చేశారని వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. ఒంగోలు వైసిపి కార్యాలయంలో గురువారం మహాత్మాగాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీజీ శాంతి, అహింసా మార్గాలే నేటి తరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ 6 హామీలు ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 2014లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏ సంపదా సృష్టించలేదని, ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, రాష్ట్రంలో ఎన్నో వైద్య కళాశాలలను మారుమూల ప్రాంతాల్లో సైతం నిర్మించామన్నారు. తాము తీసుకొచ్చిన వైద్య కళాశాలలను సిఎం చంద్రబాబు ప్రైవేటీకరణ చేస్తున్నారని, ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం పథకాల అమలుకు అప్పులు చేస్తే శ్రీలంక, బీహార్ అయిపోతుందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ▶ 2లో

బుల్లిపెట్టెలో బూచోళ్లు..!

(మొదటిపేజీ తరువాయి)

దిక్కుతోచని స్థితిలోకి వెళుతున్నారు. ఎందుకంటే ఈ సైబర్ నేరాలు ఎక్కడ నుంచి జరిగాయో తెలియడం లేదు. నియంత్రించే వ్యవస్థ కూడా లేదు.

ఇలా నిత్యం సైబర్ నేరాలు తీవ్రంగా జనాన్ని కలవరపెడుతున్నాయి. బ్యాంకు ఖాతాలన్నీ సెల్‌ఫోన్లకు, ఆధార్ కార్డులకు లింకు చేశారు. సెల్ సిమ్ తీసుకోవాలన్నా, ఇతర ప్రభుత్వ పథకాలకు ఆధార్ లింకు చేశారు. ఇక్కడే పెద్ద సమస్య వచ్చి పడింది. ఎవరి సొమ్ముకూ భద్రత లేకుండా పోయింది. గతంలో బ్యాంకులో ఉన్న డబ్బులకు ఎటువంటి ఇబ్బందీ లేదు. ఇంట్లో ఉంటే దొంగల భయంతో బ్యాంకుల్లో పెట్టేవాళ్లు. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగాక బ్యాంకుల్లో ఉంటేనే భద్రత లేకుండా పోయింది. ఐటీ టెక్నాలజీ వల్ల ఇదొక సవాలుగా మారింది. సెల్‌ఫోన్లలో ఇన్‌స్ట్రాగ్రామ్‌లు, ఫేస్‌బుక్ గంటగంటకూ చూసేవాళ్లను, గూగుల్‌పే, ఫోనుపే వంటివి రెగ్యులర్‌గా వాడేవాళ్లను హ్యాకర్లు టార్గెట్ చేస్తున్నారు. నిత్యం హెచ్చరికలు వస్తున్నా నేరాలు మాత్రం ఆగడం లేదు. ఏదో తరహా లింకు పంపుతారు. వాటిని నొక్కగానే వెంటనే వీరి ఖాతాల వివరాలు వారికి తెలిసిపోతాయి. వెంటనే వారికి అనుసంధానంగా ఉన్న ఇతరులకు కాల్ చేయడం, చాటింగ్ చేయడం వంటివి మొదలుపెట్టి నేరాలకు పాల్పడుతున్నారు. అర్జెంటుగా డబ్బులు అవసరమయ్యాయని మన మిత్రులు, బంధువులకు ఫోన్లు చేసి మోసం చేస్తున్నారు. వందలాది మందికి రోజూ ఇలా జరుగుతోంది. హ్యాక్ చేసి నేరుగా మన ఖాతాల్లోకి వచ్చేస్తున్నారు. బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు కాజేస్తున్నారు. ఇక ఈ నేరాలకు అడ్డుకట్ట ఎలా అన్నదే తెలియడం లేదు. కొందరు సాఫ్ట్‌వేర్ యువకులు కుటుంబసభ్యులకు, స్నేహితులకు పలు రకాలుగా సమాచారం ఇస్తూ జాగ్రత్తలు చెబుతున్నారు. ఫోన్లలో సెట్టింగులను ఎలా ఉంచుకోవాలి? లింకులు వచ్చినపుడు ఎలా ఉండాలనే సమాచారం ఇస్తున్నారు. మరోవైపు పోలీసులు కూడా మీడియా ద్వారా సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. అయితే నిత్యంఏదో పనుల్లో బిజీగా గడిపే జనం వీటిని పరిశీలన చేయడం లేదు. దీంతో మోసాల బారిన పడుతున్నారు. అప్రమత్తంగా లేకుండా చాటింగ్‌లోకి వెళ్లి హ్యాకర్లు అడిగిన దానికి స్పందిస్తూ సమాధానాలు కాసేపు ఇచ్చాక డబ్బులు అడగటం.. ఫోను నెంబర్లు పెట్టి వాటికి పంపాలనే దాకా వెళుతుంది. కనీసం సదరు వ్యక్తికి ఫోన్ చేసి అడిగి నువ్వేనా డబ్బులు అడిగింది? అని నిర్ధారించుకున్న వాళ్లు మాత్రం మోసాల నుంచి బయటపడుతున్నారు. ఇక ఈ కేసులను నియంత్రించే పరిస్థితి కనిపించడం లేదు. కేసులు నమోదు చేసినా పోలీసు స్టేషన్లలో పాతకాలపు చట్టాలు, పాతకాలపు పద్ధతులు, అరెస్టులు, కేసులు, చార్జిషీట్లు, కోర్టులు ఇలాగే కొనసాగుతున్నాయి. పోలీసు వ్యవస్థ ఆ దిశగా విస్తరించాలి. ఆధునిక నేరాలను అరికట్టేలా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. అప్పటివరకూ సైబర్ నేరాల పట్ల జనమే జాగ్రత్తగా ఉండాలి.

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

5న ఫీజు పోరు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

వైసిపి ఆధ్వర్యంలో 5వ తేదీన నిర్వహించే ఫీజు పోరు వాల్ పోస్టర్‌ను పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. గురువారం రాత్రి స్థానిక బూచేపల్లి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 5వ తేదీన విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసనగళం వినిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి నాయకులు చిన్నపరెడ్డి మస్తాన్‌రెడ్డి, క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, కూడల మాలకొండయ్య, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల్ని మోసగించిన సిఎం

(మొదటిపేజీ తరువాయి)

9 నెలల కాలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.లక్షా 20 వేల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. ఇంత డబ్బులు వచ్చినా ప్రజలకు పథకాలు ఎందుకు కొనసాగించలేక పోతున్నారని ప్రశ్నించారు. తమ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌పై 2016లో అప్పటి ఎన్‌డిఎ ప్రభుత్వం సిబిఐ కేసులు నమోదు చేసి కక్షపూరిత చర్యలతో వేధించినా ఆయన పార్టీని వీడలేదన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై ఇప్పటికే ఆదిమూలపు సురేష్ స్పందించి తనకు పార్టీ మారాలనే ఆలోచన లేదని వైసీపీలోనే కొనసాగుతానని పోస్ట్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఏముందని పార్టీ మారతారో చెప్పాలన్నారు. ఒకరు ఇద్దరు వారి అవసరాలకోసం పోతున్నారే తప్ప మరోకటి లేదని, వైసిపి, జగన్ కోసం పనిచేసే వారు. ప్రజల్లో తిరిగే వారు పార్టీ మారరన్నారు. జిల్లాలో బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపిని క్లీన్ చేయాలంటే తనను చేయాలని, తన వంటి వైసిపి కరుడుగట్టిన వాదులు అనేక మంది ఉన్నారన్నారు. ఆయన ఏ అవసరం కోసం పార్టీ మారారో తమకు తెలియదన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ మారితే ఒంగోలు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జిగా చుండూరి రవిబాబును పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ప్రాంతాల పునర్విభజనను బట్టి వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదిమూలపు సురేష్‌ను ఎక్కడినుంచి పోటీ చేయమన్నా ఆయన పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో నగర పార్టీ అధ్యక్షులు కటారి శంకర్, బిసి సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, కార్పొరేటర్ షేక్ ఇమాన్, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, మీరావలి, బడుగు ఇందిర, భూమిరెడ్డి అరుణ, లీగల్ సెల్ అధ్యక్షులు నగరకంటి శ్రీనివాసరావు, వడ్డమూడి వాణి, ప్రసన్న రమణమ్మ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NEERUKATTU SREENIVASA RAO** (Old Name) S/o **MALYADRI NAIDU** resident of House No.40-14-12, Gopal Nagar, 5th Line,Ongole Mandal, Prakasam Andhra Pradesh-523 001, India, I have changed my name as **NEERUKATTU SRINIVASA RAO** (New Name) S/o **MALYADRI NAIDU** Hereafter my name is known as **NEERUKATTU SRINIVASA RAO** (New Name) S/o **MALYADRI NAIDU**

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన) (RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) మెస్సర్స్ రాజ్యలక్ష్మి కాటన్ ట్రేడర్స్, ద్వారా ప్రొప్రయిటర్ శ్రీమతి ఉప్పు రాజ్య లక్ష్మి, ఫ్లాట్ నెం. 14, రామ మూర్తి అపార్ట్‌మెంట్స్, 7వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. **2. శ్రీ ఉప్పు సత్యనారాయణ,** తండ్రి: లక్ష్మయ్య, ఫ్లాట్ నెం. 104, పంచవటి అపార్ట్‌మెంట్స్, సంగడిగుంట, గుంటూరు. **3. శ్రీ ఉప్పు శంకర్ రావు,** తండ్రి: ఉప్పు లక్ష్మయ్య, ఫ్లాట్ నెం. 14, రామమూర్తి అపార్ట్‌మెంట్, బృందావన్ గార్డెన్స్, 7వ లైన్, గుంటూరు, పట్టాభిపురం–522005. **4. శ్రీమతి రాయని విజయలక్ష్మి,** భర్త: లేట్ ఆర్.కోటేశ్వరరావు, బ్యాంక్ కాలనీ, కొత్తపేట, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా. **5. శ్రీ కోల ఆదినారాయణ,** తండ్రి: బల రామయ్య, పందిళ్లపల్లి గ్రామం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ రాజ్యలక్ష్మి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14-05-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.05-09-2019** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14-05-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆస్తి-1: గుంటూరు, కొత్త కాలనీ దగ్గర, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, శ్రీ కామాక్షి నగర్ ఏరియా, అంకిరెడ్డి పాలెం గ్రామం, డి.నెం.228, రీ-సర్వే డి.నెం.228/ఈ లో 193.61 చ.గ.ల ఖాళీ ఇల్లు శ్రీ ఉప్పు సత్యనారాయణ & లక్ష్మయ్య గారి కుమారుడు శ్రీ ఉప్పు శంకరరావు గారికి చెందిన ఆస్తికి హద్దులు: **తూర్పు:** శ్రీ వెలివెల్లి నాగేశ్వరరావు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** లక్కాకులు తోమసయ్య గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** శ్రీ తెన్నేరు సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి.

ఆస్తి-2: గుంటూరు, కొత్త కాలని దగ్గర, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, శ్రీ కామాక్షి నగర్ ఏరియా, అంకిరెడ్డి పాలెం గ్రామం, డి.నెం.228, రీ-సర్వే డి.నెం.228/ఈ లో 1379.40 చ.గ.ల (28.1/2 సెంట్లు) ఖాళీ ఇల్లు శ్రీమతి రాయని విజయలక్ష్మి, భర్త: కోటేశ్వరరావు & శ్రీ కోల ఆదినారాయణ, తండ్రి:బలరామయ్య గారికి చెందిన ఆస్తికి హద్దులు: **తూర్పు:** శ్రీగోరంట్ల నాగేశ్వరరావు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** శ్రీ గాజుల నారాయణకు చెందిన ఆస్తి, **పడమర:** విక్రేతకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు.

ఆస్తి-3: గుంటూరు, పొన్నూరు రోడ్డు, ఆనందపేట పొడిగింపు, పంచవటి అపార్ట్‌మెంట్స్, బ్లాక్ నెం.1, డోర్.నెం.17-11-19 లో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 44 చ.గ.ల స్థలంలో 1100 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో గల మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.104 శ్రీ ఉప్పు సత్యనారాయణ, తండ్రి: లక్ష్మయ్య గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది: 23-01-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్ 326/2023

సయ్యద్ ఖమురున్నిసా వగైరాలు ..వాదులు

వర్సస్

షేక్ మదార్ బి వగైరాలు .. ప్రతివాదులు

To

3వ ప్రతివాది చిరునామా

షేక్ నస్రీన్ సుల్తానా భర్త నజీర్‌అహ్మద్, హౌస్ నెం: 26-43-107,భాగ్యనగర్ 4వ లైన్, 4వ క్రాస్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా , ఏపీ.

పై వాదులు దావా షెడ్యూల్ ఆస్తులను భాగ పంపకములు చేయు నిమిత్తము నీ వగైరాలపై , పై నెంబరు దావా దాఖలు చేయగా కోర్టు వారు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకొనక తప్పించుకొని తిరుగుచున్నావు. కావున కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా జారి చేయమని ఆర్డర్ వేసి ఉన్నారు. కావున నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల 21-02-2025 తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరైు మీ ఆక్షేపణలు తెలుపుకొనవలను. లేని ఎడల మీ పరోక్ష మందు విమర్శ చేసి తీర్మా నింపబడునని ఖండితముగా తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 21-02-2025

ఇట్లు
సయ్యద్ అలీ జహీర్,
కె సత్య సులోచన,
వాదుల తరపు అడ్వకేట్స్ .
సెల్ నెం: 9490281499, 9490040889

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 02/2022

in

O.S.No : 273/2014

మేదూరి చెన్నమ్మ .. వాది / పిటిషనర్

వర్సస్

కంపిలి చిన్న రోశయ్య వగైరాలు .. ప్రతివాది/ రెస్పాండెంట్

టు,

6వ రెస్పాండెంట్ చిరునామా

ఎశిరెడ్డి రాజా మహేశ్వరి భర్త రమణయ్య, మల్లపాలెం గ్రామం, పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్ నీకు కోర్టు నుండి నోటీసులు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై పిటిషన్ నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 31-01-2025న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడను.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

వాయిదా తేదీ: 31-01-2025

స్థలం : గిద్దలూరు — **ఇట్లు**
పిదతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు.
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 472/2024

ఇన్

ఓ.ఎస్. 132/2016

యెనుమల యల్లమ్మ మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు

వర్సస్

యెనుమల రంగనాయకులు మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,

ఆర్-18,

అలసందలపల్లి దేవి, భర్త: వెంకటేశ్వర్లు డోర్ నెం: 4-22, రైల్వే ట్రాక్ ఎదురుగా, నల్లబండ బజార్, గిద్దలూరు టౌన్,

పై నెంబరు ఐ.ఎ. నందు పిటీషనర్లు/వాదులు మిమ్మలను 18వ రెస్పాండెంట్‌గా చూపించి కోర్టు వారి ద్వారా ఐ.ఎ. నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకోనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు ఐ.ఎ. నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున 13-02- 2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించ బడునని ఖండితముగా తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 13-02-2025

ఎస్.వి.చలపతిరావు
న్యాయవాది, గిద్దలూరు
సెల్: 9866408526.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No : 18/2023

IN

O.S No : 225/2022

జాజం వెంకట రమణ ..డి.హెచ్.ఆర్

వర్సస్

అయ్యపు రాజు రాజేంద్ర కుమార్ .. జే.డీ.ఆర్

వేలం ప్రకటన

పై నెంబరు అమలు అర్జీలో షెడ్యూలు స్థిరాస్తిని శ్రీ కోర్టువారు 24-02-2025 వ తేదీన ఉదయం 10:30 గంటల లాగాయతు వేలం వేయుదురు. వేలంలో సవాలుదార్లు పాలుగొనవచ్చును.

షెడ్యూలు

షెడ్యూల్ ఆస్తి కొమరోలు గ్రామంలో, కొమరోలు మండలం, గిద్దలూరు సబ్-రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రేషన్ మార్కాపూర్, ప్రకాశం జిల్లాలో ఉంది. సర్వే నెం 656 విస్తీర్ణం ఎకరా 0.36 సెంట్లు

స్థిరాస్తి వివరము

సర్వే నెం 656, విస్తీర్ణం ఎకరా 0.36 సెంట్లు

హద్దులు :

తూర్పు : మాసుకొండు బాబు భూమి
పడమర : వెంగయ్య చౌదరి భూమి
ఉత్తరం : రోడ్
దక్షిణం : ఉమ్మడి సుబ్బయ్య భూమి
డిహెచ్ఆర్ విలువ : రూ.3,50,000-00
అమీనా విలువ : రూ.5,00,000-00
మార్కెట్ విలువ : రూ.1,80,000-00
తేదీ : 30-01-2025
స్థలం : గిద్దలూరు

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ భాషా,
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు

చినకొత్తపల్లిలో ఉపాధి నిధులు గోల్‌మాల్

పంచాయతీ కార్యదర్శి, సర్పంచే సూత్రధారులు

షోకాజ్ నోటీసులు జారీ చేసిన అధికారులు

ప్రజాశక్తి-అద్దంకి

గ్రామాల్లో పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన నిధులు పక్కదారి పట్టించి అధికారంలో ఉన్న నేతలు పంచుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అద్దంకి మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన మానం మురళీమోహన్ దాస్ 2018-19 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 50 లక్షలతో శ్రీనివాస్ నగర్, చిన్న కొత్తపల్లి గ్రామాలలో సీసీ రోడ్లు, సైడ్ కాలువలకు అవసరమైన మెటీరియల్‌ను సరఫరా చేశారు. సదర్ మెటీరియల్ తాలూకు రూ.15,74,283 బదిలీ ఉత్తర్వులను 2021 సెప్టెంబర్ 3న పొందారు. అయితే టిడిపి నాయకుడుగా గుర్తింపు పొందిన మానం మురళీమోహన్ దాస్‌కు డబ్బులు చెల్లించకుండా వైసిపి వర్గీయుడు అయిన గ్రామ సర్పంచ్ గుజ్జుల మల్లికా రెడ్డి, అప్పటి పంచాయతీ కార్యదర్శి కే.ఈశ్వర్ రెడ్డిలు కలసి ఫోర్జరీ సంతకాలతో నిధులను 2021 సెప్టెంబర్ 9న విత్ డ్రా చేసినట్లు తెలిసింది. సదరు విషయమై బాధితుడు మానం మురళీమోహన్ దాస్ పలు మార్లు ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. పంచాయతీ నిధులను కాంట్రాక్టు ఏజెన్సీకి చెక్కు రూపంలో చెల్లించాల్సి ఉండగా పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి సర్పంచి మల్లికా రెడ్డిలు జాయింట్ సంతకంతో మూడు చెక్కుల ద్వారా రూ.15,74,283 లను అద్దంకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి విత్ డ్రా చేసినట్లు డిఎల్‌పిఓ విచారణలో తేలింది. ఈ విషయమై ఈ నెల 24న జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ రెడ్డికి తగిన వివరణను రాబోయే పది రోజుల్లో తెలియజేయాలని షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది.

ఉపాధి హామీ నిధులతో నిర్మించిన రోడ్డు

చర్యలు తీసుకొని బిల్లులు మంజూరు చేయాలి
- మానం మురళీమోహన్ దాస్

2018 -19లో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన 50 లక్షల పనులకు గాను మెటీరియల్ సరఫరా చేశానని అందుకు గాను 2021 సెప్టెంబర్ 4న గ్రామ సభ కూడా ఆమోదించిందని దురుద్దేశపూర్వకంగానే పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ మల్లికా రెడ్డిలు తనకు రావలసిన రూ.15,74,283లను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేశారని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని సంబంధిత బిల్లులను చెల్లించాలని జిల్లా అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లు

కార్లు తరలిస్తున్న కంటైనర్ పట్టివేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

కంటైనర్‌లో హైదరా బాదు నుంచి చెన్నైకి కార్లు తరలిస్తుండగా జిపిఎస్ సహాయంతో పట్టుకున్న సంఘటన శింగరాయ కొండ, కె.బిట్రగుంట మధ్య లో జాతీయ రహదారిపై జరిగింది. హైదరాబాద్‌కు చెందిన చిట్టిబ్రోలు ఉత్తేజ్ తన కా రును మరో వ్యక్తికి బాడుగకు ఇచ్చాడు. బాడుగకు తీసుకున్న తీసుకున్న వ్యక్తి ఫోన్ స్విచ్‌ఆఫ్ చేయడంతో గురువారం జిపిఎస్ ద్వారా కారు ఎక్కడ ఉంది అనే విషయాన్ని తెలు సుకున్నారు. జాతీయ రహదారి మీద హైదరాబాదు నుంచి వెళుతుందని తెలుసు కొని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. హైవే పోలీసుల తోపాటు సిఐ సిహెచ్ హజరత్తయ్య, జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర ఆధ్వర్యంలో శింగరాయకొండ కె.బిట్రగుంట మధ్య లో కంటైనర్‌ను అడ్డుకున్నారు. సిఐ కార్యా లయానికి తర లించి విచారణ చేపట్టారు. హైదరాబాదులో కారు బాడుగకు తీసుకొని నెంబర్ ప్లేట్లు సైతం మార్చేసి కంటైనర్ ద్వారా చెన్నైకి తరలిస్తున్నారని గుర్తించారు. ఈ కారుతోపాటు మరో రెండు కార్లు కూడా లోపల ఉండటంపై వాటి మీద కూడా పోలీసులు విచారణ మొదలుపెట్టారు. వాహనాలు శింగరాయ కొండ సిఐ కార్యాలయంలో ఉంచి విచారణ చేస్తున్నారు.

దేవాలయ భూమిని ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని పాత చీరాల ఏరియా శ్రీ ఆదికేశవ స్వామి వారి దేవస్థానంకు సంబంధించిన భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిక జారీ చేస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. గతంలో కొందరు ఆ భూమి ఆక్రమణకు ప్రయత్నం చేశారని దేవస్థాన ట్రస్టీ ఆసాది అంకాల రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దేవాదాయ శాఖ ఈవో చిన్ని కృపారావు, సర్వేయర్ బ్రాహ్మణయ్య, వీఆర్వోలు గురువారం సర్వే చేసి, రికార్డులను పరిశీలించారు. ఆ భూమి లో కొంత భూమి ఆక్రమణకు గురైందని గుర్తించి, భూమిని ఆక్రమించిన వారికి త్వరలో నోటీసులు ఇచ్చి తొలగిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు

ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీకొనటంతో ఓ వ్యక్తికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన కొమరోలు మండలంలోని శింగరపల్లె క్రాస్‌రోడ్డు వద్ద గురువారం జరిగింది. ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని వేగంగా వెళ్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొనటంతో ఈ ప్రమాదం చోటు చేసుకంది. గాయాలైన వ్యక్తిని ప్రైవేటు వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ప్రమాదం కేసులో సాక్ష్యాలు తారుమారు?

స్టేషన్‌లో మారిన ట్రాక్టరు రూపురేఖలు

అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-కొండపి

ఈ నెల 21వ తేదీ మద్దులూరు రోడ్డులోని జెఎల్ కోల్డు స్టోరేజి వద్ద కట్టెల లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను బైక్ ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమాదానికి కారణమైన ట్రాక్టరును, కట్టెలతో సహా పోలీసులు స్థానిక స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్ ఇంజన్‌పై బాడీ లేదు. ఇంజన్‌కు ముందు నెంబర్ కూడా లేదు. బంపర్ తుప్పుపట్టినట్లుగా ఉంది. అయితే పోలీసు స్టేషన్‌కు తరలించిన తరువాత ట్రాక్టర్‌కు ఇంజన్‌పై బాడీ, ఇంజన్‌కు ముందు తుప్పు పట్టి ఉన్న బంపర్‌కు రంగులు అద్దారు. అనంతరం దానికి నెంబర్ కూడా వేసి కొత్తదనంతో రూపం మార్చారు. ఇలా మార్చడంపై ప్రజల నుంచి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాక ట్రాక్టర్ డ్రైవర్‌ను కూడా మార్చినట్లుగా ఆయా గ్రామస్థులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ట్రాక్టర్‌ను నడిపిన వ్యక్తికి లైసెన్సు లేకపోవడం వలన కేసు ఎక్కువ అవుతుందని, ట్రాక్టర్‌కు నెంబర్ లేకపోవడం కూడా కేసుకు బలం చేకూరే అవకాశాలు ఉన్నందున లైసెన్సు కలిగిన వ్యక్తిని ఈ కేసులో మార్చినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రమాదానికి కారణం అయిన ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి ఎవరు అనేది పోలీసులు పలు గ్రామాలలో విచారిస్తే కట్టెల ట్రాక్టర్ నడుపుతున్నది ఎవరు అనేది తెలుసుకోవచ్చునని ప్రజలు అంటున్నారు.

ప్రమాదం జరిగిన రోజు ట్రాక్టర్

కొత్తగా వేసిన నంబర్ ప్లేటు

ఎస్ఐ ప్రేమకుమార్ వివరణ

ఈ విషయంపై కొండపి ఎస్ఐ ప్రేమకుమార్‌ను వివరణ కోరగా ప్రమాదానికి కారణమయిన కట్టెల ట్రాక్టరుకు నెంబర్ గతంలోనే వచ్చి ఉన్నందని, పోలీసు స్టేషన్‌కు తరలించిన తరువాత నెంబర్ వేశారని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు బండి నడుపుతున్న వ్యక్తి తమ కేసులో నమోదు చేసిన వ్యక్తేనని స్థానికంగా ఉన్నవారు తెలియపరచగా అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువులో రొయ్యలు అపహరణ

ప్రజాశక్తి-కొత్తపట్నం

చెరువులో సుమారు రూ.5 లక్షల విలువైన రొయ్యలు అపహరించిన సంఘటన కొత్తపట్నంలో జరిగింది. అల్లూరు రెవెన్యూ పరిధిలోని కొత్తపట్నం హెూమ్ కెనాల్‌కు ఉత్తర వైపున నాలుగున్నర ఎకరాలు పొలాన్ని భత్తల రామాజీ సాగు చేసుకుంటున్నారు. ప్రతిరోజూ భార్యాభర్తలిద్దరూ పొలానికి కాపలా ఉంటారు. రాత్రి 11 గంటలకు భోజనానికి ఇంటికి వచ్చి తిరిగి రెండు గంటలకు వెళ్లగా చెరువులో రొయ్యలు దొంగతనానికి గురైనట్లు గుర్తించారు. చెరువులో ఉన్న ఫ్యానుకు వల చుట్టుకోవడం వల్ల తెగిపోయి ఫ్యాన్ ఆగిపోయింది. వలలో వచ్చినంత వరకు దొంగలు గుట్టు చప్పుడు లేకుండా పట్టుకొని వెళ్ళిపోయారు. చెరువుగట్టుపైన రొయ్యలు పడి ఉండడం, ఫ్యాన్ తిరగకుండా ఆగి ఉండడం గమనించిన రైతు చెరువులో రొయ్యలు అపహరణకు గురయ్యాయని గుర్తించారు. కొత్తపట్నం ఎస్సై వి.సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈనెల 26, 29, 30 తేదీల్లో వరుసగా మూడు రోజులపాటు 600 కేజీలు నుంచి 800 కేజీలు రొయ్యలు దొంగిలించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు.

జంపనిలో ఉద్రిక్తత

జెండా పండుగ విషయంలో వివాదం

ప్రజాశక్తి-వేమూరు

వేమూరు మండలంలోని జంపనిలో రెండు గ్రూపుల మధ్య జండా పండుగ జరుపుకునే విషయంలో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొని తీవ్ర వివాదానికి దారి తీసింది. రెండు వర్గాలవారు జనవరి 31వ తేదీన పండుగను జరుపుకోవాలని నిర్ణయించారు. అలజడులు జరుగుతాయని ఒక వర్గానికి 31న, మరొక వర్గానికి 30న పండుగ జరుపుకునే విధంగా అధికారులు అనుమతి ఇచ్చారు. దీంతో 30న పండుగ జరుపుకునే వర్గం కార్యక్రమాన్ని చేపట్టగా తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించి వారితో సంతకాలు తీసుకొని బైండోవర్ చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసులు చర్చిలోని వారిని బయటకు పంపేందుకు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న వేమూరు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికుటి అశోక్ బాబు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని పండుగ చేసుకోవడానికి కూడా రాజకీయం చేయాలా అని వారిని ప్రశ్నించారు. ఒకవర్గం ఒక్క రోజున పండుగ జరుపుకోవడం వలన గ్రామంలో ఎలాంటి ఉద్రిక్తత ఉండదని అధికారులు నాయకుల ఒత్తిడికి తలొంచి ఇలాంటి వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని అశోక్ బాబు ఆరోపించారు. ముందుగా 30వ తేదీన పండుగ కోసం సిద్ధం చేసుకున్న గ్రూపుకు అనుమతినివ్వాలని లేకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. తహశీల్దార్, పోలీసులు ఎలాంటి అలజడి లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని అనుమతి ఇవ్వడంతో పరిస్థితి చక్కబడింది.

తహశీల్దార్, పోలీసులతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

ఒంగోలులో మళ్లీ రాజకీయ ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

అవసరమైన మరో నలుగురు కూడా వచ్చే యోచనలో ఉన్నారు. ఎందుకంటే అధికారంలో ఉన్నందున ఇక్కడ ఏదైనా ఎమ్మెల్యే దామచర్లదే తుది నిర్ణయంగా ఉంది. అధికారులూ ఆయన చెప్పిందే వేదంగా భావించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇదే సమయంలో ఇప్పుడు మాజీ మంత్రి బాలినేని కూడా ఇక్కడే దృష్టి సారించారు. వైసిపి నుంచి గెలిచిన 44 మంది కార్పొరేటర్లలో ఇప్పటికే 20 మంది తెలుగుదేశంలో చేరారు. మిగతా 24 మందిలో నలుగురు మాత్రం వైసిపిలో ఉంటామని తేల్చి చెబుతున్నట్లు సమాచారం. మిగిలిన 20 మంది వైసిపి కార్పొరేటర్లను మాజీ మంత్రి బాలినేని తనవెంట తీసుకుపోయి జనసేనలో చేర్చేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఫిబ్రవరి 5న తాడేపల్లిలో జనసేనలో చేర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కార్పొరేటర్లతో మంతనాలు సాగిస్తున్నారు. 20 మందిలో ఎంత మంది బాలినేని వెంట వెళతారన్నదే చూడాలి. ఇందులో సగం మంది గ్యారంటీగా ఇప్పటికే బాలినేని వెంట వెళ్లేందుకు సిద్ధమయ్యారని సమాచారం. మిగతా వారిని కూడా అన్ని రకాలుగా బుజ్జగిస్తున్నారు. ఫిబ్రవరి 5న ఎంత మంది బాలినేని వెంట వెళతారన్నది తేలనుంది. ఇక ఎమ్మెల్యే దామచర్ల ఇప్పటికే కార్పొరేషన్‌లో అన్ని రకాలుగా దృష్టి సారించారు. మేయర్, ఉపమేయర్ సహా 20 మంది వైసిపి సభ్యులు ఉన్నందున మరికొందరు వచ్చే వారిపైనా దృష్టి సారించారు. ఆయన వ్యూహంలో ఆయన ఉన్నారు. అయితే భవిష్యత్‌లో ఒంగోలు కార్పొరేషన్ వేదికగా ఇక్కడ పాలన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విషయంలో ఎమ్మెల్యే దామచర్ల, మాజీ మంత్రి బాలినేని మధ్య వారి వర్గాల మధ్య ఎలాంటి పరిస్థితులు, పరిణామాలు చోటుచేసుకుంటాయన్నదే చూడాలి.

బహిరంగ ప్రకటన.
యూనియన్ బ్యాంకు డిపాజిట్ బాండ్లుపోయినవి.

ఇంకొల్లు మండలము బాపట్ల జిల్లాకు చెందిన, ఇంకొల్లు గ్రామము అంకమ్మ కాలనీకి సంబంధించిన, కీ.శే.తన్నీరు ఆంజనేయులు తండ్రి కోటయ్య కు సంబంధించిన యూనియన్ బ్యాంకు లో నగదు డిపాజిట్ చేసిన మూడు ఎకౌంటు ఖాతాల బాండ్లు, అంకమ్మ కాలనీ నుంచి ఇంకొల్లులో బ్యాంకుకు ద్విచక్ర వాహనంపై పోవుచుండగా పోయినవి. ఈ బాండ్లు ఆంజనేయులు కుమారుడు బ్యాంకు ఖాతాకు నామినీ గా ఉన్న తన్నీరు రామయ్య తీసుకొని పోవుచుండగా పోయినవి. ఇంకొల్లు బ్రాంచ్ కి చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన బాండ్ల ఖాతా నెంబర్లు,1-0232 20 100003369. బాండ్ నెంబర్ 2-0232201 0036181. బాండ్ నెంబర్ 3- 02322010056 839. పై ఖాతా నెంబరు కల బాండ్లు దొరికిన వారు ఇంకొల్లు యూనియన్ బ్యాంకు మేనేజరు గారికి గాని ఇంకొల్లు పోలీస్ స్టేషన్‌లో కానీ లేదా ఈక్రింద తెలియపరిచిన చిరునామాకు గాని అందించవలసినదిగా ప్రార్థన.

ఇట్లు
బ్యాంకు ఖాతా నామిని,
తన్నీరు రామయ్య సన్నాఫ్ ఆంజనేయులు.
అంకమ్మ కాలనీ ఇంకొల్లు.
ఇంకొల్లు మండలం.
బాపట్ల జిల్లా.
ఫోన్ నెంబర్: 9553507326.

సరైన సమయంలో వైద్యం అందక..

- మృత్యువాత పడుతున్న పశువులు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో పశుపోషకులు

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం పశువైద్యశాల వైద్యురాలు ఎనిమిది నెలల క్రితం డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఆమె స్థానంలో పందిళ్లపల్లి పశువైద్యశాల వైద్యురాలికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆమె పందిళ్లపల్లి, వేటపాలెం పశువైద్యశాల్లో విధులు నిర్వహించాల్సి వస్తుంది. ఈ క్రమంలో వ్యాధుల బారిన పడిన పశువులకు సరైన సమయంలో వైద్యం అందక చనిపోతున్నట్లు పశుపోషకులు వాపోతున్నారు. వైద్య అందక పశువులు మృతి చెందడంలో లక్షలాది రూపాయల విలువైన పశువులను పోషకులు పోగొట్టుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. అయినప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులకు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేసుకున్నారు. వేటపాలెంలో పశు వైద్యశాలలో రెగ్యులర్ పశువైద్యుడు లేని కారణంగా పశువులు రోగాల బారిన పడితే దూర ప్రాంతాల్లోని వైద్యశాలకు తీసుకెళ్ళాల్సి వస్తుందని పశు పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వేటపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వోదయ కాలనీ గ్రామానికి చెందిన భూపతి వెంకట్రావుకు ఆవు దూడను ప్రసవించింది. ఆ సమయంలో ఆవు గర్భసంచి నుంచి మాయ, మేయ బయటకు వచ్చింది దీంతో వెంకటరావు వేటపాలెం పశు వైద్యశాల వద్దకు పరుగులు తీశాడు. ఆ సమయంలో ఇన్‌ఛార్జి వైద్యురాలు సెలవులో ఉన్నారు. దీంతో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న చల్లారెడ్డిపాలెం పశు వైద్యశాలకు పరుగులు తీశాడు. అక్కడి కాపౌండర్ వేటపాలెం వచ్చి అనారోగ్యానికి గురైన ఆవును పరిశీలించారు. పశు వైద్యుడిని ఫోన్ ద్వారా సంప్రదించి వైద్య సేవలు అందించాడు. అయినప్పటికీ ఆవు చనిపోయింది. చనిపోయిన ఆవు ధర రూ.లక్ష రూపాయలపైగా ఉంటుందని బాధితుడు వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పశువైద్యశాలలో పర్మినెంట్ వైద్యులు లేనందున గతంలోనూ బాపయ్య నగర్‌కు చెందిన బాలాజీ సంబంధించిన 50 కోళ్ల మత్యువాత పడ్డాయి పశువులతో పాటు గొర్రెలు, మేకలు కూడా సరైన వైద్యం అందక మృతిచెందిన ఘటనలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పశు సంపదను కాపాడేందుకు గ్రామ గ్రామాన ఉచిత పశువైద్యశిబిరాలను నిర్వహిస్తోంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే వైద్యశాలల్లో అవసరమైన మేర సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాల్సి ఉంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతా ధికారులు స్పందించి వేటపాలెం పశు వైద్యశాలకు పర్మినెంట్ వైద్యుడిని నియమించాలని పశుపోషకులు కోరుతున్నారు.

సకాలంలో వైద్యం అందక మృతి చెందిన ఆవు

వైద్యం అందక పశువులు చనిపోతున్నాయి

భూపతి వెంకట్రావు,పశుపోషకుడు
సర్వోదయ కాలనీ

వేటపాలెం వైద్యశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ వైద్యురాలు ఎనిమిది నెలల క్రితం డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతానికి వెళ్లారు. ఆమె స్థానం ఇన్‌ఛార్జి వైద్యురాలిని నియమించారు. అయితే సకాలంలో పశువులు, జీవాలకు వైద్యం అందడం లేదు. పశువులు, జీవాలు మృత్యువాత పడుతున్నాయి. పశుపోషకులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ పశువైద్యుడిని నియమించాలి.

నేడు బాపట్లకు రానున్న సిపిఎం రాష్ట్ర జాతా

ప్రజాశక్తి-బాపట్ల

సిహెచ్ గంగయ్య

రాజధాని నిర్మాణం, రాష్ట్ర అభివృద్ధి న నాదంతో జరిగే సిపిఎం రాష్ట్ర జాతను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్య దర్శి సిహెచ్ గంగయ్య పిలుపుని చ్చారు. గురువారం పార్టీ కార్యాలయం లో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరిగే సిపిఎం రాష్ట్ర మహా సభల సందర్భంగా రాజధాని నిర్మాణం, రాష్ట్ర అభివృద్ధి నినాదంతో జరుగు రాష్ట్ర జాత ఈ నెల 31న మధ్యాహ్నం ఒంటిగంటకు బాపట్లకు వస్తుందన్నారు. బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర జాత శుక్రవారం నారాకోడూరు, తెనాలి, పొ న్నూరు, బాపట్ల నుంచి చీరాల, ఒంగోలు ద్వారా నెల్లూరు మహా సభల వద్దకు చేరుతుందన్నారు. గత ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర రాజధాని ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చిందన్నారు. అమరావతిని రాజధానిగా నిలుపుకునేందుకు రైతులు, ప్రజలు ఉద్యమించారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన కోరారు. రాజధానికి నిర్మాణానికి అవసరమైన రూ.50 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్‌గా ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు.

పోలీస్ స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండల కేంద్రమైన ముండ్లమూరులో సర్వే నెంబర్ 24లో మూడు ఎకరాల 66 సెంట్లు భూమిని పోలీస్ వెల్ఫేర్ ఎఎస్ఐ సీతారామరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ స్థలాలను ఆక్రమణలకు గురికాకుండా చూడాలన్నారు. ఈ స్థలాలను అభివృద్ధి పరచి పోలీస్ క్వార్టర్స్, పెట్రోల్ బంకులు, కళ్యాణ మండపాలు నిర్మించేటట్లు చర్యలు చేపడతామన్నారు. ముండ్లమూరులో బ్రిటిష్ కాలంలో 1901లో నిర్మించిన స్థలాలను పాత పోలీస్ స్టేషన్లో పరిశీలించి మనుగడలోకి తీసుకురావడానికి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్ఐ సోమేపల్లి కోటేశ్వరరావు, ఎస్ఐ వై.నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి-బాపట్ల

సలగల రాజశేఖర్‌బాబు

గత వైసిపి హయాంలో అప్పులపాలైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిలో పెడుతున్నాడని బాపట్ల జిల్లా టిడిపి అధ్యక్షులు, బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అన్నారు. గురువారం పట్టణంలో విద్యానగర్‌లో ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో మాట్లాడారు. అస్త వ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిన అవసరం ఉంద న్నారు. కేంద్రం నుంచి నిధులు సాధించడమే గాక పారిశ్రామిక వేత్తలను ఒప్పించి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రానికి జీవనాడులైన పోలవరం, అమరావతి అభివృద్ధికి కంకణం కట్టుకొని పనిచేస్తున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం జరుగుతున్న కృషిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు.

న్యాయం చేయాలని తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి - చీరాల

పుట్టుకతోనే ఎడమ కన్ను పూర్తిగా పోవటంతో పెన్షన్ పొందుతున్న తనకు రీసర్వేలో సదరన్ సర్టిఫికేట్ రాదని కంటి వైద్యులు అంటున్నారని తమకు న్యాయం చేయాలని మహిళ అధికారులను వేడుకుంది. చీరాల పట్టణానికి చెందిన కృష్ణవేణి పుట్టుకతో తన ఎడమ కన్ను కోల్పోయింది. అయితే ఆమె సదరన్ సర్టిఫికేట్ తీసుకొని గత కొన్ని ఏళ్లుగా పింఛన్ పొందుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సదరం సర్టిఫికెట్లు రీవెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు సర్టిఫికెట్ ఇవ్వటం కుదరదన్నారు. దీంతో పెన్షన్ కోల్పోవాల్సి రావడంతో ఆమె తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసింది.

ఎమ్మెల్సీగా లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

కృష్ణ–గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ నేత ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు గెలుపుకోసం పనిచేయాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశంలో యుటిఎఫ్, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, రైతు, కౌలు రైతు, చేనేత కార్మిక సంఘం నాయకులు వి.సురేష్, జి.సుధాకర్, మురుగుడు సత్యనారాయణ, జి.నాగరాజు, పి.మనోజ్ కుమార్, కె.రామస్వామి పాల్గొని మాట్లాడారు. ప్రజల గొంతుకగా, ప్రజా ఉద్యమాలను బలపరుస్తు 2007 నుంచి పిడిఎఫ్ పేరుతో శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, రైతులు వివిధ ప్రజ సంఘాలు సమస్యలు మీద శాసన మండలిలో లక్ష్మణరావు పని చేస్తున్నారన్నారు. కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, రైతు సమస్యలు వినిపించే గొంతిక పిడిఎఫ్ మాత్రమేనన్నారు. పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుని శాసనమండలికి మరోసారి పంపించాలన్నారు. అనంతరం ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు అల్తాఫ్, నాయకులు ఆలీ, బాజీ ఏకాంబరాచారి, ఖలీలుల్లా పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పౌరహక్కులపై అవగాహన

ప్రజాశక్తి-పంగులూరు

పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పంగులూరులోని ఎస్సీ కాలనీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ శివ శ్రీను మాట్లాడుతూ ఈ సమాజంలో అంటరానితనం నేరమన్నారు. బడి ఈడు పిల్లలంతా పాఠశాలలో ఉండాలన్నారు. ముప్పవరం ఎస్సీ బాలుర వసతి గృహ అధికారి వీరస్వామి మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు ప్రతినెల 30వ తేదీన ఎస్సీ ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దేవాలయ ప్రవేశం అడ్డుకున్నా, హోటల్స్‌లో రెండు గ్లాసుల పద్ధతి ఉన్నా నేరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంగులూరు–1, 2, వీఆర్వోలు చింపారావు, కోలా గ్రేస్ పావని, వెల్ఫేర్ అసిస్టెంట్ సంజీవరాణి, మహిళా కానిస్టేబుల్ గద్దె అరుణ, ఎఎన్ఎం ఎస్తేరు రాణి, శరత్, ఎన్.పీటర్ పాల్గొన్నారు.

'15 నిమిషాల సిటీ'పై గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కళాశాలలో గురువారం '15 నిమిషాల సిటీ' పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఐటీ రీసెర్చ్ స్కాలర్ జి.అనిల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నివాస ప్రాంతం నుండి 15 నిమిషాల్లో అవసరమైన సేవలను పొందగలగడమే 15 నిమిషాల సిటీ కాన్సెప్ట్ అన్నారు. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గించటం, కాలుష్యాన్ని నియంత్రించటం ప్రజల సమయాన్ని ఆదా చేయటంలో కీలక పాత్ర వహిస్తుందన్నారు. ప్రస్తుతం పట్టణాలు అత్యధిక జన సాంద్రతతో వేగంగా విస్తరిస్తున్నాయని ఈ పరిస్థితుల్లో ఈ విధానం ప్రజల జీవన మార్గాలను స్థిరీకరించటం, మెరుగు పరచటంలో సమర్థవంతమైన పరిష్కారం అవుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడటంలో ఇది సహకరిస్తుందన్నారు. తద్వారా నగర అభివృద్ధి మరింత సమతలంగా ఉండేటట్లు చేసుకోవచ్చునని తెలిపారు. ఇది స్థిరమైన అభివృద్ధికి దారితీస్తుందని తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి టి.కిరణ్ కుమార్ మాట్లుడుతూ విద్యార్థులు నగర సమతుల్యతకు తోడ్పడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ గెస్ట్ లెక్చర్‌కు జి.విజయ కుమార్ కోఆర్డినేటరుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ కె.జగదీష్ బాబు మాట్లాడారు.

రీసర్చ్ స్కాలర్ అనిల్‌రాజ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు మణిలాల్

ప్రజాశక్తి-నగరం

అధికారుల వేధింపులకు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఫీల్డ్ అసిస్టెంట్ పి.వెంకటేశ్వరరావు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్ డిమాండ్ చేశారు. సజ్జవారిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ పులివర్తి వెంకటేశ్వరరావు భౌతిక కాయానికి సిఐటియు నాయకులు, వివిధ ప్రజా సంఘాల నేతలు, నగరం మండలం వైసిపి నాయకులు, తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు మణిలాల్ మాట్లాడుతూ 17 సంవత్సరాల కాలం నుంచి పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను అకారణంగా 6 నెలల నుంచి విధులు నిర్వహించకుండా నగరం మండలం ఎంపీడీవో మరియు ఉపాధిహామీ పథకం కార్యాలయాల ఉన్నతాధికారులు వేధించారన్నారు. కోర్టునుంచి ఉత్తర్వులు వచ్చినాయి నా డ్యూటీ నేను చేసుకుంటాను అని అధికారులను కలవగా నిన్ను తొలగిస్తాం, నువ్వెలా ఉద్యోగం చేస్తావో చూస్తామంటూ బెదిరించడంతో మనోవేదన గురై గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన తెలిపారు. అధికారులు చిరు ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటం ఆడటం దారుణమన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం క్యాంప్ ఆఫీసు, జనసేన కార్యాలయం, జిల్లా గ్రీవెన్స్‌లో కూడా ఫిర్యాదులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కెవి.లక్ష్మణరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు గోవతోటి తిరుపతిరావు, బొల్లెద్దు కోటేశ్వరరావు, కర్ర నాగరాజుకుమారి, జాలాది బుజ్జి అమ్ములు, వైసిపి నాయకులు ఇంకొల్లు రామకృష్ణ, ఎన్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మణిలాల్

అంగన్‌వాడీలను ఉద్యోగులుగా గుర్తించాలి

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ఎంపీ మాగుంట కార్యాలయంలో అర్జీ ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎంపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గురువారం నాడు ఆల్ఇండియా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) పిలుపులో భాగంగా ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతున్న కేంద్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలని, ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేయాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ ఆ సంఘం నేతలు ఎంపీ కార్యాలయ వ్యక్తిగత కార్యదర్శి రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. గుజరాత్ హైకోర్టు తీర్పు మేరకు అంగన్వాడీ వర్కర్స్‌ను మూడవ తరగతి ఉద్యోగులుగా, హెల్పర్స్‌ను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని పార్లమెంట్ సభ్యుల ద్వారా పార్లమెంట్లో చర్చించాలని కోరారు. సమస్యలను పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డికి తీసుకెళ్ళి పార్లమెంటులో చర్చ జరిగేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎ.పి.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, ఒంగోలు ప్రాజెక్టు అధ్యక్షురాలు జె పద్మావతి, అంగన్వాడీలు కృప, పద్మావతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి శ్రీదేవి జోలికొస్తే ఊరుకోం

ఎంఎస్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిపై సస్పెండ్ అయిన జడ్జి రామకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలు, తక్షణమే ఉపసంహరించుకోకపోతే ఊరుకునేది లేదని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ మండిపడ్డారు. బుధవారం ఉండవల్లి శ్రీదేవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సస్పెండ్ జడ్జి రామకష్ణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒంగోలులో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావుకి ఎంఎస్‌పిఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులు జయకుమార్, శేఖర్, అభిషేక్, జేమ్స్, సురేష్ పాల్గొన్నారు.

'నారాయణ' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- నారాయణను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి..
- విద్యార్థి సంఘాల ధర్నా

ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్న నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, విద్యాసంస్థల యజమాని నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. అనంతపురం నారాయణకు చెందిన విద్యార్థి ఫీజుల కోసం యాజమాన్యం ఒత్తిడి భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై గురువారం నాడు ఒంగోలులోని నారాయణ విద్యాసంస్థ ఎదుట ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వినోద్ మాట్లాడుతూ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో నారాయణ విద్యాసంస్థలు విద్యార్థులను ఫీజులు చెల్లించాలని తీవ్రమైన వేధింపులకి గురిచేస్తున్నారని ఆరోపించారు. అనంతపురం నారాయణ కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని నిలబెట్టడంతో విద్యార్థి మనస్తాపానికి గురయ్యి అక్కడికక్కడే మూడో అంతస్తు నుండి దూకి మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కార్పొరేటు విద్యాసంస్థలను విచ్చలవిడి దోపిడీని అదుపుచేయడంలో విఫలమైందని విమర్శించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు చనిపోతున్నారని, అలాంటి సంస్థలపై చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టాన్ని, నిబంధనలను పాటించని నారాయణ విద్యాసంస్థల నిర్వాహకుడైన నారాయణను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పూర్తిగా కార్పొరేటు సంస్థలకు అమ్ముడుబోయిందని, ఈ ఘటనలపై ఇంటర్ బోర్డు కమిషనర్ ఎందుకు మౌనం ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే విద్యాశాఖ, ప్రభుత్వం జోక్యం చేసుకుని ఘటనకు కారకులైన నారాయణ కళాశాలను సీజ్ చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థి కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్, ఆనంద్, నాయకులు విజయ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జె వెంకటేష్, నగర నాయకులు సిహెచ్.విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

కళావేదికను ప్రారంభిస్తున్న లయన్స్ గవర్నర్ గోపిచంద్

'లయన్స్ క్లబ్' సేవలు అభినందనీయం

'లయన్స్' గవర్నర్ పి.గోపిచంద్

ప్రజాశక్తి-చీమకుర్తి

సేవా రంగంలో చీమకుర్తి లయన్స్ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ క్లబ్బు గత 30 ఏళ్లుగా చేస్తున్న సేవలు అభినందనీయమని లయన్స్ గవర్నర్ పి.గోపిచంద్ అన్నారు. చీమకుర్తి లయన్స్ క్లబ్, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా లయన్స్ గవర్నర్ అధికార పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చలువాది బదరీ నారాయణ సౌజన్యంతో నిర్మించిన బాలికల మరుగుదొడ్లను లయన్స్ గవర్నర్ లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక ఎన్ఎస్‌పి మండల పరిషత్ పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నూనె హేమ సుందర్‌రావు ఆధ్వర్యంలో నిర్మించిన కళా ప్రాంగణాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక జవహర్ నర్సింగ్ హోమ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. సభకు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఎస్‌కె అబ్దుల్ హై, డి వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు మాట్లాడారు. లయన్స్ వైస్ గవర్నర్ ఆర్ లక్ష్మీనారాయణ, మాజీ గవర్నర్ పి విజయ్ కుమార్‌రెడ్డి, లయన్స్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్లు చలువాది బదరీ నారాయణ, నూనె వెంకట సుబ్రహ్మణ్యం, చీమకుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నూనె హేమ సుందర్‌రావు, ఎస్.అంజిరెడ్డి, కోశాధికారి చలువాది పార్థసారథి, లయన్స్ డైరెక్టర్ చలువాది రమేష్, ఎంఈఓ డివిఎల్ నరసింహారావు పాల్గొన్నారు. గవర్నర్ గోపికృష్ణ అధికార పర్యటన సందర్భంగా మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

వేతనాలందక వేదన

- పది నెలలుగా జీతాలు అందని దైన్య స్థితి
- అర్ధాకలితో అలమటిస్తున్న ఏపీఎస్ఐడీసీ సిబ్బంది..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నెల కాదు, రెండు నెలలు కాదు.. పది నెలలుగా ఆ 'వేతన జీవులకు' జీతాలు అందని దయనీయ పరిస్థితి తలెత్తింది. సాధారణంగా స్థానిక సంస్థల్లో పనిచేసే పారిశుధ్య సిబ్బందికి ఇటువంటి సమస్య తలెత్తడం ఇప్పటివరకు చూశాం. ప్రభుత్వ అనుబంధ సంస్థగా పేర్కొన్న 'ఏపీఎస్ఐడిసి' (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ కార్పొరేషన్) శాఖలోనూ ఈ పరిస్థితి చోటు చేసుకోవటం గమనార్హం. ఉద్యోగుల కుటుంబాల రోజువారీ అవసరాలు, పిల్లల చదువులు, వైద్యం వంటి కనీస అవసరాలకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 200 మంది ఉద్యోగులకు జీతాలు అందని పరిస్థితి ఉంది. ఒంగోలు డివిజన్ పరిధిలో 17 మంది ఉద్యోగులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య ఇప్పటిది కాదు.. గత కొన్నేళ్లుగా కొనసాగుతూనే ఉంది. జీతాల కోసం సంఘటితమై గతంలో ఆందోళన చేపట్టిన అనుభవం ఉంది. ఉద్యోగ సంఘాలు దశలవారీగా ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రివర్గంతో చర్చించడంతో గతంలో ప్రభుత్వం రూ.15 కోట్లు జీతాల కోసం అడ్వాన్సుగా మంజూరు చేసిన అనుభవం ఉంది. ఇదే అనుభవంతో కొత్త ప్రభుత్వంతో సిబ్బంది రాష్ట్ర స్థాయిలో చేసిన ప్రయత్నం ఫలించలేదు. కమిషన్డ్ ప్రాజెక్టు కింద పనిచేస్తున్న ఈ డిపార్ట్మెంట్ కు జీతాలు పేరుతో బడ్జెట్ కేటాయించలేమని ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు సమాచారం. ఈ కారణంగా ఏపీఎస్ఐడీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు..

తమ శాఖ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ, వేలాది రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న తమకు జీతాలు చెల్లించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 198 ఎత్తిపోతల పథకాల ద్వారా 1,19,106 ఎకరాల భూమి సాగవుతోంది. తద్వారా 45,874 మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

ఏపీఎస్ఐడీసీ కార్యాలయం (ఫైల్)

నెల్లూరు జిల్లా కందుకూరు పరిధిలో 12 ఎత్తిపోతల పథకాల ద్వారా 2,926 ఎకరాలు సాగుతుండగా 1631 మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారు. బాపట్ల జిల్లా పరిధిలో (అద్దంకి, చీరాల, పర్చూరు నియోజకవర్గాలు)57 పథకాల ద్వారా 72,540 ఎకరాలు సాగవుతుండగా 36,410 మంది రైతుల లబ్ధి చేకూరుతుంది. ప్రకాశం జిల్లాలో 129 పథకాల ద్వారా 43,640 ఎకరాలు సాగవుతుండగా 17,833 రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

కమిషన్డ్ ప్రాజెక్టు కింద వేతనాల చెల్లింపు విధానం:

రాష్ట్రవ్యాప్తంగా ఈ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది జీతాలకు ప్రత్యేకమైన బడ్జెట్ విడుదలయ్యే పరిస్థితి ఉండదు. పని ఆధారిత పద్ధతిలో 15 శాతం కమిషన్డ్ ప్రాజెక్టు కింద (ఎస్టాబ్లిష్మెంట్ చార్జీల రూపంలో) వేతనాలు చెల్లించే పద్ధతి అమలులో ఉంది. ఈ పథకం రూపొందించినప్పుడు 1974లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.140 కోట్లు మూలధనం కేటాయించింది. ఆ పద్ధతే నేటికీ అమల్లో ఉంది. ఉదాహరణకు ఒక పథకానికి సంబంధించి రూ.కోటితో ప్రాజెక్టు చేపట్టి 50 శాతం పూర్తయితే 15 శాతం రూ.7.5 లక్షలు ఎస్టాబ్లిష్మెంట్ ఛార్జీలు కింద చెల్లించే పద్ధతి అమలవుతుంది. ఆ మొత్తాన్ని జీతాలుగా, ఖర్చుల కింద వినియోగించుకునే పద్ధతి అమల్లో ఉంది. కార్పొరేషన్ ప్రారంభించిన తొలినాళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పుష్కలంగా నిధులు మంజూరు చేసిన పరిస్థితి ఉంది. సంస్కరణల వల్ల అయితేనేమి, విధానాల వల్ల అయితేనేమి గత కొన్ని ఏళ్లుగా ఏపీఎస్ఐడిసికి నిధులు కేటాయించకపోవడం, పనులు చేసినప్పటికీ నిధులు కేటాయించకపోవడం వంటి పరిణామాల వల్ల ఉద్యోగులకు వేతనాల సమస్య తలెత్తింది. గత ప్రభుత్వంలో ఈ శాఖను తీవ్రంగా నిర్లక్ష్యం చేసినట్లు విమర్శలు ఉన్నాయి. గతంలో చేసిన పనులకు సంబంధించి ఇప్పటివరకు నిధులు మంజూరు కాని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా సిబ్బందికి రావాల్సిన 15 శాతం ఎస్టాబ్లిష్మెంట్ ఛార్జీలు జమ కాకపోవడం వల్ల ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు.

డిప్లాయ్‌మెంట్ పట్ల ఆందోళన

గత పదేళ్లుగా ఏపీఎస్ఐడిసి శాఖకు దామాషా పద్ధతిలో నిధులు మంజూరు కాకపోవడం, గత ప్రభుత్వం ఈ శాఖను తీవ్ర నిర్లక్ష్యం చేయడం వంటి పరిణామాల వల్ల ఏపీఎస్ఐడిసి సంక్షోభంలోకి నెట్టబడింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పెండింగ్ బిల్లులు, వేతనాల సమస్యలపై రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపారు. నిధుల విషయం అటుంచి ఉద్యోగుల సమస్యపై రాష్ట్రస్థాయి కమిటీని నియమించి డిప్లాయ్‌మెంట్ అమలుచేస్తామని హామీ ఇచ్చింది. అయితే రెగ్యులర్ ఉద్యోగులకు సమస్య లేనప్పటికీ ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 70 శాతం మంది ఉద్యోగులకు ముప్పు వచ్చినట్లయితే గత పది, పదిహేను సంవత్సరాలుగా ఈ శాఖలో ఏఈఈలుగా, టెక్నికల్ సిబ్బందిగా, పరిపాలన సిబ్బందిగా కొనసాగుతున్నారు. ఒంగోలు డివిజన్ పరిధిలో ఇద్దరు రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా.. 15 మంది ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్నారు. ఇంజనీరింగ్, డిగ్రీ పాలిటెక్నికల్ వంటి ఉన్నత చదువులు చదువుకుని ఇందులో పనిచేస్తున్న తమకు న్యాయం చేయాలని న్యాయం చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

దళితులకు స్మశాన స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని పోతవరం ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ సభ నిర్వహించారు. ప్రతి పేదవాడి సమస్యను తమ దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరించేందుకు మండల ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని అన్నారు. ఎఎస్ఐ ఎ రాంబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల న్యాయబద్ధమైన సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే సున్నితంగా పరిశీలించి దళితులకు అండగా నిలుస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ దాడులపై ప్రభుత్వం ఇచ్చిన జిఒను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. దళితసేన నియోజకవర్గ అధ్యక్షులు గర్నిపూడి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో మనిషి చనిపోతే కనీస స్మశాన స్థలం లేక ఇబ్బందులు గురవుతున్నారని, దళితులతో కలిసి ఎఎస్ఐకి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం ఆ గ్రామాన్ని సందర్శించి స్మశాన స్థలాన్ని పరిశీలించి ఆక్రమదారులపై చట్టపరమైన చర్య తీసుకొని ప్రభుత్వం

దరఖాస్తులు స్వీకరిస్తున్న సత్యనారాయణ

ఇచ్చే జిఒ నెంబర్ 1231 అమలు చేస్తానని హామీ ఇవ్వడంతో దళితులు దళిత సంఘాల నాయకులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, మాదిగ మహానాడు ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి గట్టుపల్లి ప్రసాద్, కరెంట్ ఎల్‌ఫర్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్, ఎఎస్‌డబ్ల్యు ఆఫీస్ నుండి ప్రతాప్‌రెడ్డి, పోతవరం మాజీ సర్పంచ్ కోట నాగేంద్రం, విద్యాశాఖ నుండి అంజయ్య, హౌసింగ్ డిపార్ట్మెంట్ నుండి వర్క్ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు, పోతవరం గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ సభ్యుని పరామర్శ

ప్రజాశక్తి - దొనకొండ

మండలంలోని రుద్రసముద్రం గ్రామంలోని ఎస్టీ కుటుంబంపై జరిగిన దాడిలో బాధిత కుటుంబంను ఎస్టీ కమిషన్ అండగానిలచి ఆదుకుంటుందని ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా సోమశంకర్‌నాయక్ స్పష్టం చేశారు. ఈనెల 16న గ్రామంలోని ఎస్టీ కుటుంబంపై అదే గ్రామంకు చెందిన కొందరు దాడి చేసి వారి రేకులషెడ్ ధ్వంసం చేసి నిప్పంటించగా రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో ఇతర వస్తువులు దగ్ధమైన సంఘటనపై బాధితుల పిర్యాదు మేరకు గురువారం ఆయన గ్రామం కు వచ్చి విచారించారు. దాడి సమయంలో దగ్ధమైన వస్తువులు, రేకులషెడ్‌ను పరిశీలించారు. సంఘటన జరిగిన తీరుపై బాధిత కుటుంబాన్ని విచారించారు. ఈ కేసులో ఎటువంటి సెక్షన్లు నమోదు చేశా రని ఇన్‌ఛార్జి ఎస్ఐ శివను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఐఆర్ చూసి గిరిజన కుటుంబంపై దాడి చేసిన వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో ఎస్పీతో చర్చించా రు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. గ్రామంలో ఇటు వంటి సంఘటన జరగటం దురదృష్టకరమని అన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన వారెంతటివారైనా చట్టప రంగా చర్యలు తీసుకునేందుకు, బాధిత కుటుంబంకు ప్రభుత్వం నుండి అన్నీ రకాల సహాయం అందేలా ఎస్టీ

విచారిస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్

కమిషన్ చర్యలు తీసకుంటుందన్నారు. కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులకు ప్రస్తుతం రూ.1.50లక్షలు, కేసు నడుస్తుండగా మరో రూ.4.50లక్షలు అందేలా, ఇంటి నిర్మాణం, గిరిజన శాఖ ద్వారా ఆటో ఇప్పించేలా ప్రయత్నం చేస్తామన్నారు. పోలీసులు ఈ కేసులో నిర్లక్ష్యం వహిస్తే ఎస్టీ కమీషన్ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అన్నీ అధికారాలు ఉపయోగిస్తామని అన్నారు. అనంతరం బాధిత కుటుంబంకు తహశీల్దార్ సమకూర్చిన వందకేజీల బియ్యం, చెక్కర, కందిపప్పు అందజేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ శ్రీదేవి, ఎస్సై శివ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

పంటల సాగుపై శిక్షణ

ప్రజాశక్తి-దర్శి

రైతులు వేసవి పంటలుగా నువ్వులు, మినుము పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ పరిశోధ న స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి సంధ్యా రాణి వ్యవసాయాధికారులకు సూచించారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో జనవరి మాసానికి సంబంధించి శిక్షణ, సందర్శనకు అధ్యక్షత వహించి వ్యవసాయ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం నీటి వసతి ఉన్న రైతులు, నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులందరూ నువ్వు లు లేదా మినుము పంట వేస్తే మంచి లాభదాయ కదా దిగుబడులు పొందవచ్చని సూచించారు. సేంద్రియ ఎరువులతో పాటు పోషకాలను కూడా పైపాటుగా లేదా ద్రవరూపంలో వాడుకుంటే పైర్లను ఆరోగ్యవంతంగా ఉంచుకొని నాణ్యమైన దిగులు సాధించవచ్చని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి ప్రతినిధిగా ఒంగోలు నుంచి విచ్చేసిన సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ రైతులం దరూ ఖరీఫ్ పంటలను తగిన సమయంలో వేసుకొని తగినంత తేమ ఉండేంతవరకు ఎండలో ఆరబెట్టు కోవాలని సూచించారు. రబీ పంటల్లో సస్య రక్షణ పాటించాలని సూచించారు. మొక్కజొన్న, పప్పు ధాన్యాల పంటల్లో కూడా తప్పని సరిగ్గా సస్యరక్షణ చర్యలు చేపట్టి పురుగులు, తెగుళ్లను అదుపులో ఉంచుకోవాలని తెలిపారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్

మాట్లాడుతున్న పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఈ సంధ్యారాణి

డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో నాగార్జునసాగర్ కాల్వ ప్రాంతంలో సాగు చేసే రైతులు వేసవిలో సాగు చేసుకో దగ్గ రకాలు, వాటి పోషక, కలుపు యాజమాన్య పద్ధతులను వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ సిహెచ్ వరప్రసాద్ సలహాలు, సూచనలు అందించారు. అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానంలోని ప్రయోగ క్షేత్రాలను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సందర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ పరిశోధనస్థానం శాస్త్రవేత్త హరిత, కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మానస, జిల్లాలోని వివిధ వ్యవసాయ సబ్ డివిజన్ల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తమీం అన్సారియా స్థానిక అధికారులకు సూచించారు. మార్కాపురం వెళ్తూ మార్గమధ్యలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సుల్లో ఎన్ని అర్జీలు వచ్చాయో, ఎన్ని పరిష్కరించారని తహశీల్దార్ ఆవుల సురేష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ సదస్సులు, బంగారు బాల్యం కార్యక్రమాలపై కలెక్టర్ ఆరా తీశారు. విఆర్‌ఓలతో కొద్దిసేపు మాట్లాడి ప్రతి అర్జీని పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. పరిష్కారానికి నోచుకొని దరఖాస్తులు ఉంటే వాటికి సంబంధించిన ఎండార్స్మెంట్ దరఖాస్తుదారినికి ఇవ్వాలని అన్నారు. తహశీల్దార్ ఆవుల సురేష్, డిటి అరుణ, ఆర్ఐ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్, విఆర్‌ఓలు ఉన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న ఖాశిం కుటుంబ సభ్యులు

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన షేక్ పొతకమూరి ఖాసిం 11వ వర్ధంతి సందర్భంగా స్థానిక కురిచేడు రోడ్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు, మిఠాయిలు, 50కేజీల బియ్యం, కందిపప్పు, నూనె, నిత్యావసర వస్తువులు అందజేశారు. వారి కుటుంబ సభ్యులు, పెద్దకుమారుడు షేక్ ఖాసిం, చిన్నకుమారుడు షేక్ చిన్నఖాసిం, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎఫ్ఐఆర్ కాపీ చూపిస్తున్న దళిత నేత నీలం నాగేంద్రరావు

మల్లయ్య ముఠాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

ప్రజాశక్తి-తాళ్లూరు

మండలంలోని చింతలపాలెం దళితుల భూమిని ఆక్రమించి పంటను నష్టం చేసిన ఎద్దు మల్లయ్య ముఠాపై దళిత నేత నీలం కృషితో గురువారం ఎట్టకేలకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయింది. గ్రామంలో 60ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా 10ఎకరాలు ఎస్సీ, ఎస్టీ భూమి లేని కూలీలు సాగు చేసుకుంటున్నారు. ఆ పక్కనే ఉన్న 50ఎకరాలలో సొంత భూములు ఉండి కూడ పది ఎకరాల భూమిని ఆక్రమించుకున్న పంట నష్టపరిచిన పెత్తందారులపై కేసు నమోదు చేసినట్లు దారా అంజయ్య తెలిపారు. దర్శి సిఐ రామారావు ఆదేశాలతో ఎస్ఐ మల్లికార్జునరావు దళితుల భూమి ఆక్రమించిన ఎద్దు మల్లయ్య ముఠాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఎద్దు మల్లయ్య ముఠాను వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు.

వివాహ వేడుకల్లో డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వివాహ వేడుకలకు హాజరైన బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు, దర్శిలో స్థానిక ఎమ్మెల్యే గురువారం వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్లూరు విశాలాంధ్ర విలేఖరి తూము శ్రీనివాసరెడ్డి, లక్ష్మీ ప్రసన్న కుమార్తె హిమవర్షిణి వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం దర్శిలోని ప్రముఖ వైద్యులు బాలయ్య కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిపిలు పోశం మధుసూదన్‌రెడ్డి, గొల్లపాటి మోషే, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, ఇడమకంటి వెంకటేశ్వర్‌రెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, కటకం శ్రీనివాసరావు, గూడా శ్రీనివాసరెడ్డి, నాగంపట్లపాలెం సర్పంచ్ చెమట సుబ్బారావు, వాసుదేవరెడ్డి ఉన్నారు. తాళ్లూరులో తోము శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహానికి తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి పాల్గొన్నారు.

వధువును ఆశీర్వదిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి : తాళ్లూరు మండల విశాలాంధ్ర విలేకరి తూము శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీ ప్రసన్న కుమార్తె హిమవర్షిణి వివాహ వేడుకలో టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఆమెతోపాటు మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, గొంది రమణారెడ్డి, సమర రాచకొండ వెంకట్రావు, ఐడే ఉన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

మున్సిపాలిటీ నుంచే అనుమతులు

ప్రజాశక్తి - కనిగిరి

స్థానిక మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో గురువారం పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడారు. పట్టణంలో భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల మంజూరు అధికారాలను మున్సిపాలిటీకి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అన్ని రకముల భవనాలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలకు సంబంధించి అనుమతులు ఇకనుంచి మున్సిపాలిటీ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అన్ని సౌకర్యాలు, నిబంధనల మేరకు కల్పించినట్లయితే లేఔట్ల అనుమతులు మున్సిపాలిటీ నుండి మంజూరు చేస్తుందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణల పై చర్యలు చేపట్టే అధికారం మున్సిపల్ కమిషనర్‌కు ప్రభుత్వం కల్పించిందని అన్నారు. సమావేశంలో కమిషనర్ డేనియల్ జోసెఫ్, పట్టణ ప్రణాళిక సెక్రటరీ సువర్ణ కుమార్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ తమ్మినేని సుజాతారెడ్డి, వైసిపి నాయకులు పులి శ్రీను పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

జాతిపితకు ఘన నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సి.హెచ్.వి. శ్రీనివాసమూర్తి అధ్యక్షతన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించి, చుక్క రక్తం కూడా కారకుండా దేశానికి స్వాతంత్ర్యం సంపాదించారని కొనియాడారు. అందుకే చరిత్రలో 1920 నుండి 1947లో స్వాతంత్ర్యం వచ్చేవరకు వున్న కాలాన్ని గాంధీ యుగం అంటారన్నారు. ఆయన సేవలు మరువలేనివని, ఆయన సూచించిన మార్గంలో మనం నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోవి శ్రీనివాసరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, దామా నాగేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, కె.హనుమంతరావు, బసవయ్య పాల్గొన్నారు.

భట్టిప్రోలులో గాంధీజీకి నివాళులర్పిస్తున్న అధికారులు

భట్టిప్రోలు: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ భట్టిప్రోలు, వాసవి క్లబ్ కుబేర వనిత భట్టిప్రోలు ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్, రథం సెంటర్‌లోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐపిసి కేసిజీఎఫ్ తూనుగుంట్ల శ్రీధర్, సిల్వర్ స్టార్ కేసిజీఎఫ్ బొలిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా ఆఫీసర్ బూర్లె రాంప్రసాద్, శనగపల్లి శ్రీనివాసరావు, సెనగపల్లి రవీంద్ర క్లబ్ మెంబర్లు, వాసవి క్లబ్ భట్టిప్రోలు అధ్యక్షులు బూర్లె వెంకట చంద్రశేఖర రావు,

బాపట్లలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

కార్యదర్శి కొత్త నాగ వెంకట రవితేజ, కోశాధికారి విడెల శ్రీనివాస రావు వాసవి క్లబ్ కుబేర వనిత అధ్యక్షులు మద్దుల లక్ష్మి ప్రియా, కార్యదర్శి తోనుగుంట్ల బేబీ రాణి, కోశాధికారి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పర్చూరు: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పర్చూరు కోట్ల బజార్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళుల అర్పించారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ స్టేట్ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు హరిప్రసాదరావు నారాయణ, సుబ్రహ్మణ్యం, అజయ్, హరి, సిద్దయ్య, రంగా, బుజ్జి, షణ్ముఖ, సుబ్బయ్య, శీను, సురేష్ పాల్గొన్నారు.

సంతమాగులూరు: సంతమాగులూరు గ్రంథాలయ శాఖలో గురువారం గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పర్చూరులో గాంధీ విగ్రహం వద్ద నాయకులు

నిజాంపట్నం : జాతీపిత మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు. గురువారం నిజాంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో నాగలక్ష్మి మాట్లాడుతూ బ్రిటిషు పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించడానికి మహాత్మ గాంధీ చేసిన కృషి ఎన్నడూ మరువలేనిదన్నారు.

నిజాంపట్నంలో నివాళులర్పిస్తున్న అధికారులు

బాపట్ల: గాంధీజీ సందేశం నేటి కాలానికి అనుసరణీయమని తహశీల్దార్ షేక్ సలీమా అన్నారు. గురువారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడు తూ మహాత్మా గాంధీ కేవలం భారతీయులనే గాక ఆయన సందేశంతో ప్రపంచవ్యాప్తంగా ఎందరినో ప్రభావితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, సీనియర్ అసిస్టెంట్ సాల్మన్ రాజు, సిబ్బంది భవాని, గౌరీ సాయి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం గాంధీ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ అని అభివర్ణించారు. గాంధీ మార్గాన్ని నేటి యువత అనుసరించాలన్నారు.

బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్

మహిళాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-చీరాల

మహిళల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని మెప్మా సిఎంఎం కొండయ్య అన్నారు. గురువారం చీరాల పట్టణంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో అర్బన్ మహిళా మార్ట్‌ను అయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు అనేక రుణాలు అందించి వారు తయారు చేసిన ఉత్పత్తులను అర్బన్ మార్కెట్ ద్వారా విక్రయించుకునే అవకాశాలను ప్రభుత్వ కల్పించిందన్నారు. మహిళల ఎదుగుదల కోసం ప్రభుత్వం మెప్మా గ్రూపుల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలోని రమణాయపాలెంలో గురువారం అన్నంబొట్లవారిపాలెం పశు వైద్యాధికారి డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పాడి రైతు తాటిపర్తి సీతారామరెడ్డి ప్రారంభించారు. పశువులకు చూడి నిర్ధారణ పరీక్ష నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. దూడలు, గేదెలు, గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. పశువులకు లివర్ టానిక్స్ ఖనిజ లవణ మిశ్రమాన్ని అందించారు.

సిఐటియు నాయకులు గుంజి వెంకట్రావు మృతి

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండల సిఐటియు కార్యదర్శి, సిపిఎం మండల నాయకులు గుంజి వెంకట్రావు (72) గురువారం మృతి చెందారు. వెంకట్రావు బిఎస్ఎన్ఎల్‌లో పని చేస్తూ నరసరావుపేటలో 2014 ఆగస్టులో ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం స్వగ్రామైన అద్దంకి వచ్చి సిపిఎం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. పార్టీ పిలుపు మేరకు సిఐటియు బాధ్యతల్లో కొనసాగారు. భార్య అన్నపూర్ణ కూడా నాలుగేళ్ళ క్రితం అనారోగ్యంతో మరణించారు. వెంకటరావుకి ఇద్దరు

గుంజి వెంకట్రావు (ఫైల్)

కుమారులు, కుమార్తె ఉన్నారు. ఇటీవల మరణించిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభలో వెంకట్రావు కూడా పాల్గొన్నారు. ఆ సందర్భంగా తాను మృతి చెందినా తన దేహాన్ని సమాజానికి ఉపయోగపడేలా హాస్పటల్‌కు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తన కుటుంబ సభ్యులకు కూడా తాను చెప్తానని పార్టీ కూడా జోక్యం చేసుకొని తన కోరిక తీర్చాలని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు శుక్రవారం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కుష్టు వ్యాధి నివారణ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి డాక్టర్ మహమ్మద్ సాదిక్ అన్నారు. గురువారం జాతీయ కుష్టు నిర్మూలన పక్షోత్సవాలు, మహాత్మాగాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని స్పర్శ జాతీయ కుష్టు నిర్మూలన పక్షోత్సవాలను పట్టణంలో మున్సిపల్ హైస్కూల్‌లో మహమ్మద్ సాదిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కుష్టు వ్యాధి నివారణపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు 15 రోజుల పాటు15 రోజులు కుష్టు వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించి అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు కుష్టు వ్యాధి

మాట్లాడుతున్న మహమ్మద్ సాదిక్

నివారణకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీపీఎంవో పీవీ సుబ్రహ్మణ్యం, హెచ్ఈవో బి.కృష్ణారెడ్డి, ఉపాధ్యాయురాలు అడే బుజ్జి, డీఎస్ఓ మార్గరెట్, మల్లికార్జునరావు, లెప్రసీ ఎయిడ్స్ టీబీ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

వికలాంగ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వేటపాలెం

చీరాల ఎల్ఐసి బ్రాంచి ఆవరణలో రాష్ట్ర వికలాంగ ఉద్యోగుల సంఘం 2025 క్యాలెండరును బ్రాంచి మేనేజర్ బి.రమేష్ బాబు గురువారం ఆవిష్కరించారు. సందర్భంగా బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ తమ బ్రాంచిలో పని చేస్తున్న ఉద్యోగి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎన్నిక కావడం ఈ క్యాలెండరు ఆవిష్కరించం చాలా ఆనందంగా ఉదన్నారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా జాయింట్ సెక్రటరీ ఆర్‌విఎస్ రామిరెడ్డి, బ్రాంచి సెక్రటరీ టి.విజయ కుమార్ మాట్లాడుతూ తమ సహచర మిత్రుడుకి ఈ పదివి రావటం చాలా ఆనందంగా ఉదన్నారు.

అక్షరాస్యతతోనే దేశ ప్రగతి

ప్రజాశక్తి-పంగులూరు

అక్షరాస్యతతోనే దేశ ప్రగతి సాధ్యమని, అక్షరాస్యత సాధించిన ఏ దేశమైనా అభివృద్ధి చెందుతుందని పంగులూరు ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ ప్రోగ్రాం కింద జరిగిన వయోజన విద్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు ఉన్న మహిళలు తప్పకుండా వయోజన విద్య నేర్చుకోవాలని ఆమె అన్నారు. మండల విద్యాశాఖ అధికారి జి.వీరాంజనేయులు మాట్లాడుతూ, సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య సూపర్‌వైజర్ జ్యోతి, ఏపీఎం జ్యోతి ప్రసాద్, వివోఏలు, సిసిలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో అడ్మిషన్‌కు బ్రిడ్జి కోర్సు

ప్రజాశక్తి-నిజాంపట్నం

పాలిటెక్నిక్ రెండో సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో బ్రిడ్జి కోర్సును నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుధాకర బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను ఐటీఐలో రెండు సంవత్సరాల కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులు 3 సంవత్సరాల పాలిటెక్నిక్ కోర్సులో నేరుగా 2వ సంవత్సరంలోకి అడ్మిషన్ పొందవచ్చు అని తెలిపారు. అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ విద్యార్హతల సర్టిఫికేట్‌లను కళాశాలలో సమర్పించాలని చెప్పారు. ఈ బ్రిడ్జి కోర్సును ఫిబ్రవరి 21వ తేదీ వరకు నిర్వహిస్తామని చెప్పారు. పూర్తి వివరాలకు జి.వెంకటేశ్వరరావు, ఏటీవో (ఫిట్టర్) సెల్ నెం. 9963509246, జి.వి.ఆర్.యన్.ప్రసాద రావు, ఏటీవో (యం.సి.డి.) సెల్ నెం.8309914256 లలో సంప్రదించాలని సూచించారు.

ఫైలేరియా నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వ్యాధి వ్యాప్తికి కారణమైన దోమల లార్వా నిర్మూలనకు చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి గోపీనాథ్ సూచించారు. డబ్ల్యుఎన్‌టిడి దినోత్సవం గురువారం నిర్వహించారు. భట్టిప్రోలు వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మలే రియా ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు చేపట్టాల్సిన అంశాలను ప్రస్తావిస్తూ వీధు ల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ ఈ వ్యాధులు దోమల వలన వ్యాప్తి చెందుతుందన్నారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లో 400 నుంచి 500 వ రకు బోధకాలు కేసులు నమోదయినట్లు తెలిపారు. విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డిఎల్ పద్మజా, సిహెచ్ రామలక్ష్మి, సూపర్వైజర్ ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

కలెక్టర్ తమీమ్అన్సారియా

తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-తర్లుపాడు

రెవెన్యూ సదస్సులోని అర్జీలను సంతృప్తకర స్థాయిలో, గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తర్లుపాడు తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులలో, మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను, పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విచ్చేసిన కలెక్టర్‌తో తర్లుపాడు గ్రామస్తులు మాట్లాడుతూ తమ పొలాలు పోలేబోయిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి రికార్డులు ట్యాంపరింగ్ చేసి, కొందరు రెవెన్యూ అధికారుల సహాయంతో ఆక్రమించాడని కలెక్టర్ ముందు వాపోయారు. బీసీ కాలనీకి చెందిన గోగు వెంకటేశ్వర్లు తనకు చెందిన స్థలాన్ని ఆక్రమణ చేసి, నివాసాలు ఏర్పరచుకొని, దొంగ పట్టాలు సృష్టించారని, ఈ స్థలం కోసం పది సంవత్సరాలుగా కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఫలితం లేకుండా పోయిందని కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. ఈ ఆక్రమణలపై వార్తలు ప్రచురించిన విలేకరులపై దుర్భాషలాడుతూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కొందరు పాత్రికేయులు ఆమెకు వివరించారు. ఒకే వ్యక్తి ఇంతమందికి చెందిన భూములను ఆక్రమించాడని తెలపడంతో ఆగ్రహానికి గురైన కలెక్టర్ తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని, ఆ భూములన్నింటినీ రెడ్ మార్కులో పెట్టాలని ఆదేశించారు. బుద్ధపల్లి గ్రామానికి చెందిన ఆక్రమణదారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా శిక్షించబడతారని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయభాస్కర్, సీసీ సుబ్బారావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మహాత్ముని బాటలో నడవాలి

గాంధీజీకి మంత్రి స్వామి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అహింసతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని, ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఒంగోలు గాంధీరోడు లోని గ్రామచావడి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, పలు సంఘాల నేతలు, జిల్లా అధికారులతో కలిసి మంత్రి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవ లను మరింత సులభంగా అందజేయడానికే రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ సేవలను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేడు ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్ ఉందని, వీటి ద్వారా ప్రభుత్వ సేవలను సులభంగా పొందవచ్చున్నారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ మహాత్ముని స్ఫూర్తితో రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ గాంధీజీని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, ఏఆర్ ఎఎస్‌పి అశోక్ బాబు, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీ ప్రసన్న, డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైసీపీలోనే ఉంటా.. పార్టీ మారను..

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

మాట్లాడుతున్న సురేష్

ప్రజాశక్తి-సింగరాయకొండ

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని మాజీ మంత్రి, కొండెపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. తాను వైసీపీలోనే ఉంటానని, పార్టీ మారబోనని చెప్పారు. గురువారం సింగరాయకొండ లోని ఆయన కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, తాను జీవితకాలం జగన్‌తోనే ఉంటానని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతానని చెప్పారు. కేసులు పెట్టి బలులు పంపించినా కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడేది లేదన్నారు. ఆయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ సుల్తాన్, పొన్నలూరు జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మసనం వెంకట్రావు, పఠాన్ రియాజ్, షేక్ కరీం, పిట్టా బ్రహ్మయ్య, యనమల మాధవి షేక్ అబిద్, షేక్ నౌషాద్ చొప్పర వెంకన్న ఉన్నారు.

దూరంగా ప్రజాప్రతినిధులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయానికి దూరంగా ఉంటున్నారు. కొండెపి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎంపీపీలు, జడ్పీటీసీలు ఉండగా ఒక పొన్నలూరు జడ్పిటిసి మాత్రమే సమావేశానికి వచ్చారు. ఇక సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వార్డు సభ్యులు సైతం వైసీపీ కార్యక్రమాలకు, సురేష్ కార్యాలయానికి దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది.

బిఎడ్ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

- ఫిబ్రవరి 10 నుంచి 15 వరకు పరీక్షల నిర్వహణ
- ఏకెయు ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ డాక్టర్ కెవిఎన్ రాజు వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో ఫిబ్రవరి 4 నుంచి 10వ తేదీ వరకు జరగాల్సిన బిఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కెవిఎన్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అధికారులు ప్రకటించిన కొత్త షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 10 నుంచి 15వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 4న జరగాల్సిన పేపర్- 1 పరీక్ష 10న, 5న జరగాల్సిన పేపర్ - 2 పరీక్ష 11వ తేదీన, 6న జరగాల్సిన పేపర్ - 3 పరీక్ష 12వ తేదీన, 7వ తేదీన జరగాల్సిన మెథడాలజీ - 1 పరీక్ష 13వ తేదీన, 8వ తేదీన జరగాల్సిన మెథడాలజీ-2 (ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ) పేపర్ 14వ తేదీన, 10వ తేదీన జరగాల్సిన ఫిజికల్ సైన్స్ మెథడాలజీ పేపర్ 15వ తేదీన నిర్వహించనున్నామన్నారు. షెడ్యూల్ వివరాలను ఆయా కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్ విద్యార్థులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

కేసుల్లో సాక్ష్యాధారాలు పక్కాగా సేకరించాలి

- ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు - వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పరిశీలన

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

కేసుల్లో సాక్ష్యాధారాలు, సాంకేతిక ఆధారాలు పక్కాగా సేకరించి.. కేసులు పరిష్కరించాలని ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు పోలీసు అధికారులకు సూచించారు. ఒంగోలు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ గురువారం పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ అధికారులకు దర్యాప్తులోని మెళకువలను తెలియజేశారు. దొంగతనం, ఇతర నేరాలపై దృష్టి పెట్టి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో దస్త్రాలు పెండింగులో లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీస్ స్టేషన్ సిబ్బంది, అధికారులు విజిబుల్ పోలీసింగ్‌లో పాల్గొనాలని ఆదేశించారు. వాహనాల తనిఖీలు, రాత్రి గస్తీ విధులు నిర్వహించాలని చెప్పారు. విధులు నిర్వర్తించేటప్పుడు ఒక చోట నిలబడి కాకుండా, ఉన్న ఏరియా మొత్తం పర్యవేక్షిస్తూ నేరాలు జరగకుండా, రాంగ్ పార్కింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ నాగరాజు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ రుణాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు ప్రక్రియను బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు పరిశీలించారు. గురువారం నాడు ఒంగోలు నగరంలోని రామ్‌నగర్ వార్డు సచివాలయాన్ని ఆయన సందర్శించారు. ప్రభుత్వం నిర్దేశించిన వెబ్‌సైట్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులు మూడు నిమిషాల వ్యవధిలోపే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కలిగినట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన వ్యవధిలోపు దరఖాస్తు చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని వార్డు సచివాలయ సిబ్బందికి సూచించారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు నిర్వహణ
- ఆర్ఐఓ ఏ.సైమన్ విక్టర్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో 2024 2025 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆర్ఐఓ ఏ.సైమన్ విక్టర్ తెలియజేశారు. ఈ ఏడాది నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలను ఫిబ్రవరి, మార్చి నెలలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, తగిన కార్యాచరణ యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామన్నారు.

నైతిక, పర్యావరణ విద్య పరీక్షలు

ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 1న నైతిక- మానవ విలువల పరీక్ష, 3న పర్యావరణ విద్య పరీక్ష జరుగుతుందన్నారు. . ఈ రెండు పరీక్షలు ఆయా కళాశాలలోని ప్రథమ సంవత్సరం విద్యార్థులందరికీ నిర్వహిస్తామన్నారు. ఈ రెండు పరీక్షలు ప్రథమ విద్యార్థులకు తప్పనిసరని, ఈ పరీక్షలకు ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా ఆన్‌లైన్‌లో ప్రశ్నపత్రం పరీక్ష సమయానికి అరగంట వస్తుందన్నారు. ఈ రెండు పరీక్షలు జిల్లాలో 186 కళాశాలలో నిర్వహిస్తున్నామని, గతంలో పాత విద్యార్థులు ఎవరైనా అప్పట్లో ఈ పరీక్షలు రాయకపోతే ప్రస్తుతం రాయవచ్చన్నారు. ఈ రెండు పరీక్షలలో అర్హత పొందితేనే ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ జారీ అవుతుందన్నారు.

ఫిబ్రవరి 5 నుంచి ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు

ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుంచి 20 వరకు మూడు విడతలుగా 35 పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షలు నిర్వహించటానికి అవసరమైన ప్రయోగశాలలు సంతృప్తిగా ఉన్న కళాశాలలనే పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామన్నారు. ప్రయోగశాలలో సరిగా లేని కళాశాలలను, వాటికి సమీపంలోని పరీక్షా కేంద్రాలకు జత చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ గా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులను నియమించామన్నారు. ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు జరుగుతాయన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అన్ని ప్రయోగశాలలో నిఘా కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని జిల్లా, ఇంటర్ బోర్డు కార్యాలయానికి అనుసంధానం చేశామన్నారు. ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు ప్రతి కోర్సుకు ప్రాక్టికల్ ఎగ్జామినర్ అధ్యాపకులను బోర్డు నియమించిందన్నారు. ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలకు 3902 మంది ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు హాజరవుతున్నారన్నారు.

19 నుంచి జనరల్ సైన్స్ పరీక్షలు

జనరల్ ఇంటర్ విద్యార్థులకు సైన్స్ ప్రాక్టికల్ ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు రెండు విడతలలో జరుగుతాయన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్, సబ్జెక్టుల్లో ప్రాక్టికల్ ఎగ్జామినర్‌ను బోర్డు నియమించిందన్నారు. ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు అమర్చి వాటిని జిల్లా ఇంటర్ బోర్డ్ కార్యాలయాలకు అనుసంధానం చేశామన్నారు. జనరల్ సైన్స్ ప్రాక్టికల్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 14.538 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. సైన్స్ ప్రాక్టికల్‌లో భాగంగా మైనర్ సబ్జెక్టు జియోగ్రఫీ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రంగా గిద్దలూరు ఎస్‌వి జూనియర్ కళాశాలను ఎంపిక చేశామన్నారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు కె.ఆంజనేయులు, ఏ.చంద్రశేఖర్, పి.కోటేశ్వరరావు, రామసుబ్బారెడ్డి, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్ నిరంతరం పర్యవేక్షిస్తారని కమిటీ కన్వీనర్, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఏ.సైమన్ విక్టర్ తెలియజేశారు.

పరీక్షలు సజావుగా నిర్వహించండి

అధికారులకు డిఆర్ఓ ఆదేశం

జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై గురువారం సాయంత్రం ఆయన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ కె.వెంకటేశ్వర్లును ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను సజావుగా జరపాలని ఆయన సూచించారు. సమావేశంలో ఆర్ఐఓ ఏ.సైమన్ విక్టర్, ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ కె.వెంకటేశ్వర్లు, ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, డిపిఒ జి.వెంకట నాయుడు, డిఎం,హెచ్, మున్సిపల్ కార్పొరేషన్, పోస్టల్, ఆర్టీసి నుంచి అధికారులు పాల్గొన్నారు.